# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

బుధవారం | 10 జూలై 2024 | పేజీలు 8



బొబ్బాఖాన్ చెరువు నాలాపై ప్రైమార్క్ టవర్లు..

## "ముంపు" ముప్పుకి..!

# ముడుపులే కారణమా..?

### ప్రైమార్క్- కల్పవృక్ష నిర్వాహకుల నుంచి అధికారులు ప్రయోజనాలు పొందారా..?



కల్పవృక్షలో 2022లో ఇలా ఉండేది.. ఫైల్ ఫోటో..

- 100 విల్లాల వరద విపత్తుకి అధికారుల బాధ్యతారాహిత్యమే కారణం కాదా..?
- 00.17 గుంటల నాలా కబ్జాపై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారు.?
- రెవెన్యూ సర్వేయర్ తప్పుడు స్కెచ్ మ్యాప్‌తో.. మొదలైన ప్రైమార్ కబ్జా పర్వం..
- బొబ్బా ఖాన్ లేక్ఐడి నం. 2856 చెరువు నాలా కబ్జా..
- శాంతాశ్రీరామ్ (కల్పవృక్ష)లో వందేళ్ళ కట్టుకాలువను భారీ పైపులైన్ ద్వారా అక్రమంగా దారిమళ్ళిపు..!!
- భారీ టవర్ల నిర్మాణాలు అధికారులకి కనిపించడం లేదంటే నమ్మమంటారా.?
- పలుమార్లు జాయింట్ సర్వేలో.. నాలా కబ్జాని గుర్తించిన అధికారులు..
- గత సెప్టెంబర్ 5న భారీ వర్షాలకు శ్రీరామ అయోధ్య విల్లాల్లో 4 ఫీట్ల ఎత్తులో ఏరులై పారిన వరదలు..!
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం..! ఏడాదిగా సమస్యను పరిష్కరించని కమిషనర్ కల్వకుంట్ల..
- అధికారులు తలచుకుంటే..! చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాకు వదిలేయ వచ్చని ఇదో నిదర్శనం..

మాధవ్ పత్తి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 9:**

అధికారులే అక్రమార్కులుగా నిలుస్తున్నారా..? ప్రైమార్క్ కబ్జాలో చెరువు నాలా ఉన్నట్లు గుర్తించిన రెవెన్యూ, ఇరిగేషన్ చర్యలకు జాప్యం ఎందుకు..? తీసుకున్న ముడుపులకు న్యాయం చేస్తున్నారా..? తప్పుడు సర్వేతో హెచ్ఎండిఏ అనుమతులకు కారణమైన సర్వేయర్ శ్రీనివాసాచారిపై చర్యలేవి..?ప్రైమార్కు నిర్వాహకుల వద్ద అధికారులు ఎవరి స్థాయిలో వాళ్ళు ముడుపులు దండుకుంటున్నారా..? బీఆర్ఎస్ కౌన్సిలర్ భర్త అండతో..! ఆయనకో నేత సిఫార్సులతో చెరువులు , కట్టుకాలువలు కబ్జా చేస్తారా..? శాంతాశ్రీరామ్ (కల్పవృక్షం) నిర్వాకంతో..! కట్టు కాలువ కబ్జా చేయడానికి, ప్రభుత్వ అనుమతి లేకుండా..! నర్సాపూర్ హైవే సర్వీసు రోడ్డులో పైపులైన్ ద్వారా దారిమళ్ళించారని "పెన్ పవర్" దినపత్రికలో వార్తను ప్రచురించినా.. కమిషనర్ కల్వకుంట్ల రెండుసార్లు..! ఇరిగేషన్ అధికారులు మూడు సార్లు కల్పవృక్ష సైట్‌ను సందర్శించి కబ్జాకు గురికాలేదని బుకాయించారు.. ప్రైమార్క్ టవర్‌ల కిందే..! బహుదూర్‌పల్లి బొబ్బాఖాన్ చెరువు లేక్ఐడి నెం.2856 చెరువు నాలా స్థలాన్ని 00.17 గుంటలు (సుమారు 2 వేల గజాలు) కబ్జాచేసి ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లు నిర్మించిన ఒక అక్రమార్కుడికి..! శాంతాశ్రీరామ్‌లో వందేళ్ల కట్టుకాలువను కనుమరుగు చేయడం పెద్ద పనేమి కాదు..! కేవలం "రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్ఎండిఏ, మున్సిపల్" అధికారుల సహకారంతోనే ప్రైమార్క్, కల్పవృక్ష నిర్వాహకులు రెచ్చి పోతున్నారు.. చర్యలు జాప్యం చేస్తున్నారు..

-2లో



కల్పవృక్షలో ప్రస్తుతం ఇలా.. నాలాపై కన్‌స్ట్రక్షన్ చేసినది చూడవచ్చు..

## గంజాయి డ్రగ్స్ విక్రేతలపై నిఘా..!

# డాగ్ తేజా తనిఖీలు..!



- సైబరాబాద్ సీపీ.. మేడ్చల్ డీసీపీ..ఆదేశాల మేరకు దుండిగల్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు..
- సిఐ శంకరయ్య ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తాలో 20 షాపుల్లో డాగ్ తేజా తనిఖీలు..
- దుండిగల్ పియస్ పరిధిలో మాదకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు..

-3 లో

## చేపల దాణా కంపెనీలో.. అగ్ని ప్రమాదం..!

- మూసి ఉన్న కంపెనీలో అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలను రేకెత్తిస్తుంది..
- పేట్ బషీరాబాద్ పి.యస్ పైప్‌లైన్ రోడ్ చేపల దాణ తయారీ కంపెనీలో ప్రమాద ఘటన..
- మంటలు అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది..



-4 లో

# "ముంపు" ముప్పుకి..! ముడుపులే కారణమా..?



















ప్రైమార్క్ టవర్‌ల కింద కనుమరుగైన చెరువు నాల ఇదే..




కల్పవృక్షలో కట్టుకాలువను హైవే సర్వీస్ రోడ్డులో దారిమళ్ళిస్తున్న.. ఫైల్ ఫోటో..

హెచ్ఎండిఏ వెంచర్‌ల నిర్వాకంతో బహదూర్‌పల్లి గ్రామానికి 'ముంపు' ముప్పు తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు.. బొబ్బాఖాన్ చెరువు నాలాను ప్రైమార్క్ కబ్జా చేయగా..! కల్పవృక్షలో తమ నిర్మాణాలకు అడ్డు లేకుండా..! కట్టుకాలువను దారిమళ్ళించి సర్వీసు రోడ్డు ద్వారా పాత నాలాకే కలిపారు.. మరోవైపు మంత్రులు, ప్రజాప్రతినిధుల సిఫార్సులతో ఇరిగేషన్ అధికారులు అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రైమార్క్ అండ్ శాంతాశ్రీరామ్ (కల్పవృక్ష) వెంచర్‌లకు సంపూర్ణ సహకారంతో పనులకు ఆటంకం లేకుండా పోయింది.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ..!సదరు వెంచర్ నిర్వాహకులు పలుకుబడి ఉండటంతో చర్యలు తీసుకోలేక పోతున్నారు.. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కూడా జోక్యం చేసుకోకపోవడం..! హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి బహదూర్‌పల్లికి వరదవిపత్తు తప్పదని తెలుస్తోంది..

మొదటి
పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా దుండిగల్ మున్సిపల్ బహదూర్‌పల్లిలోని శ్రీరామ అయోధ్య విల్లాల వాసులకు ఈసారి వరద విపత్తు తప్పదనే తెలుస్తోంది.. గత సంవత్సరం నీటిలో వాహనాలు కొట్టుకు పోతుంటే..! చోద్యం చూసిన రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారులు..! అందుకు కారణమైన ప్రైమార్క్‌పై చర్యలు చేపట్టలేక పోతున్నారు.. చెరువు నాలాను కబ్జాచేసిన అక్రమార్కులకే అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వడం బాధాకరమని స్థానికులు ఆరోపిస్తున్నారు.. అధికారులు "ప్రైమార్క్ వెంచర్" నిర్వాహకులకు ఇంతగా సహకరించాల్సిన అవసరం ఏముంది.. రెవెన్యూ సర్వేయర్ శ్రీనివాస్ చారి 2019లో కక్కుర్తితో చేసిన పొరపాటు..! ప్రైమార్క్ టవర్‌లకు హెచ్ఎండిఏ అనుమతులు లభించడానికి ప్రధాన కారణమైంది..! చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా..! 2023లో మరో సర్వేయర్ చేసిన సర్వేలో ప్రైమార్క్ అక్రమార్కుల కబ్జా తతంగం బట్టబయలు అయింది.. సర్వేలో 17 గుంటల నాలా స్థలం కబ్జా చేశారని..! మరోవైపు ఉన్న చెరువు నాలాను కూడా మట్టితో పూడ్చివేశారని గుర్తించారు.. సర్వేలో తప్పును గుర్తించిన అధికారులు.. ప్రైమార్క్ కబ్జాలపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు.. మరోవైపు వర్షాకాలం సమీపిస్తుండటంతో..!




ప్రైమార్క్.. నాలా కబ్జాతో శ్రీరామ అయోధ్యలో విల్లాల్లోకి వరద ఉధృతి..

సర్వీస్ రోడ్డులో కట్టు కాలువ పైపులైన్ మ్యాన్ హెూల్స్..







కల్పవృక్ష కట్టుకాలువ కబ్జాతో స్తంభించిన నీరు.. తాజా ఫోటో..

శ్రీరామ అయోధ్య విల్లావాసులు మరింత భయాందోళన చెందుతున్నారు.. ఓవైపు వర్షాకాలం సమీపించి చిన్న వర్షానికి కూడా,రోడ్డుపై..! మోకాళ్ళ లోతు నీరు నిలిచి బహదూర్‌పల్లి వాసులు భయాందోళన చెందుతున్నారు.. "ప్రైమార్క్ వెంచర్" నిర్వహకులపై చర్యలు తీసుకుని చెరువు నాలాను పునరుద్ధరించాలని కోరుతున్నారు..

## శాంతాశ్రీరామ్ (కల్పవృక్షులో.. కట్టుకాలువ దారిమళ్ళింపు..

దుండిగల్ మున్సిపల్ పరిధి, బహదూర్ పల్లి గ్రామానికి చెందిన సర్వే నెంబర్లు 223(పార్ట్), 154(పార్ట్), 155(పార్ట్), 159(పార్ట్) 160, 161, 162, 163,164, 165, 166, 167, 168, 169, 170 డెక్కన్ టౌన్ శిప్ సుందరం, రాఘవులు, పుల్లారావు, అనే ముగ్గురు 2002లో కొనుగోలు చేశారని గ్రామస్తుల సమాచారం.. ఇదిలా ఉండగా కల్పవృక్ష వెంచర్‌లో ఉన్న కట్టుకాలువపైనే..! ప్రస్తుతం భారీ టవర్లు నిర్మిస్తున్నారని..! అందుకే భారీపైపులైన్ ద్వారా నర్సాపూర్ హైవే సర్వీసు రోడ్డులో..! 'యు' ఆకారంలో కట్టుకాలువను దారిమళ్ళించారని స్థానికులు ఆరోపిస్తున్నారు..! అయితే మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు మాత్రం కబ్జా జరగలేదని చెప్పడం గమనార్హం.. దారిమళ్ళించిన నాలా ఎక్కడిదని ప్రశ్నిస్తే జవాబు లేదు.. ఒక్కరోజు వర్షంపడితేనే క్రాంతినగర్ కాలనీలో నీరునిలిచి అస్తవ్యస్తంగా తయారైంది.. మరి ఎడతెరిపి లేకుండా భారీవర్షాలు కురిస్తే పరిస్థితి చేయదాటే ప్రమాదం ఉంది..

## చెరువు నాలా కబ్జాచేసిన ప్రైమార్క్‌కు..! అధికారుల అండ..!!

మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బహదూర్‌పల్లి గ్రామ సర్వే నెం.188, 189, 191, అండ్ 210 బొబ్బాఖాన్ చెరువు నాలా ప్రవహించే సర్వే నెంబర్‌లలో 00.17 గుంటలు( 2 వేల గజాలు) నాలా స్థలం కబ్జా చేసినప్పటికీ చర్యల ప్రస్తావన లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది..! అక్కడ నాలా ఉన్నట్లు చూపించకుండా రెవెన్యూ సర్వేయర్ అక్రమార్కులతో కుమ్మక్కై తప్పుడు స్కెచ్‌మ్యాప్ జారీచేశారు..! సర్వేలో గుర్తించిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదు..! మరోవైపు రైతుల రిజిస్ట్రేషన్ పత్రాలతో 2001 నుండి నాలా ఉన్నట్లు ఆధారాలతో పెన్ పవర్ దినపత్రికను సంప్రదించారు.. పెన్ పవర్ దినపత్రికలో 2023 ఆగష్టు 10వ తేదీన "ప్రైమార్క్ నిర్మాణాల్లో..చెరువు కాలువ భూస్థాపితం" అన్న వార్తా కథనంతో సర్వే నిర్వహించిన అధికారులు ప్రైమార్క్ కబ్జాపై చర్యలకు ఆమడ దూరంలో ఉంటున్నారు..

# గంజాయి డ్రగ్స్ విక్రేతలపై నిఘా..! డాగ్ తేజా తనిఖీలు..!

## సైబరాబాద్ సీపీ.. మేడ్చల్ డీసీపీ..ఆదేశాల మేరకు దుండిగల్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు..

## సిఐ శంకరయ్య ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తాలో 20 షాపుల్లో డాగ్ తేజా తనిఖీలు..

## దుండిగల్ పియస్ పరిధిలో మాదకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు..

**సైబరాబాద్ వ్యాప్తంగా ముఖ్యంగా నగర శివారు ప్రాంతాల్లో గంజాయి, మాదక ద్రవ్యాల విక్రయాలు..! విద్యార్థులే టార్గెట్‌గా మత్తులో దింపుతున్న వారిపై పోలీస్ యంత్రాంగం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది.. యువత పెడదారి పట్టకుండా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించి.. డ్రగ్ మాఫియాను రూపుమాపేందుకు ప్రత్యేక విభాగాలను నియమించింది.. గంజాయి రవాణా మూలాలు, విక్రేతలు, మాదకద్రవ్యాలు వినియోగించే వారిపై విస్తృతంగా నిఘా పెట్టి చర్యలు చేపడుతున్నప్పటికీ..! డ్రగ్ మాఫియా విభిన్న మార్గాలను ఎంచుకుంటూ, గంజాయి, మాదకద్రవ్యాలు గుట్టు చప్పుడు కాకుండా రవాణా చేస్తున్నారు.. విద్యార్థులే కాదు.. భవన నిర్మాణ కూలీలు కూడా మత్తుకు బానిసలై పోతున్నారు..గతంలో భవన నిర్మాణ కార్మికులే లక్ష్యంగా గంజాయి ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటనల దృష్ట్యా పోలీసులు ఆ కోణంలో కూడా నిఘా పటిష్ఠం చేయాలని పలువురి విజ్ఞప్తి..**

**దుండిగల్, పెన్ పవర్, జూలై 9**







దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిదిలో మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా..! సైబరాబాద్ సీపీ, మేడ్చల్ డీసీపీ ఆదేశానుసారం గంజాయి, డ్రగ్స్ విక్రేతలను గుర్తించేందుకు..! ప్రత్యేక శిక్షణ పొందిన "స్నైపర్ డాగ్ తేజా"తో..! పోలీసులు గండిమైసమ్మ చౌరస్తాలోని 20 షాపులను విస్తృత తనిఖీలు చేపట్టారు.. దుండిగల్ సీఐ శంకరయ్య ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.. టెక్‌మహేంద్రా యూనివర్సిటీ సమీపంలోని హెూటల్స్, ఫాన్ షాప్స్, గండిమైసమ్మ లోని హెూటల్స్, బేకరీ,విద్యార్థుల సమూహం వద్ద, స్నైపర్ డాగ్ తేజాతో పోలీసుల విస్తృతంగా తనీఖీలు చేశారు.. బిటెక్ విద్యార్థులే లక్ష్యంగా గంజాయి,డ్రగ్స్ సప్లై చేస్తున్నారన్న సమాచారం మేరకు తనీఖీలు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక టీమ్‌ను నియమించి గట్టి నిఘాను ఏర్పాటు చేసినట్లు దుండిగల్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్య తెలిపారు.. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు విక్రయాలపై,ప్రజలు సామాజిక బాధ్యతతో పోలీసులకు సమాచారం అందజేయాలని పోలీసులు సూచించారు.. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు, రవాణాపై కఠినమైన చట్టాలతో శిక్షకు అర్హులు అవుతారని తనిఖీల సమయంలో షాపు యజమానులను హెచ్చరించారు.. ఈ మాదకద్రవ్యాల తనిఖీ లలో దుండిగల్ సిఐ శంకరయ్య, ఎస్సై శంకర్, ఎస్సై రాజేష్, ఏఎస్సై లక్ష్మి రెడ్డి, మరియు సిబ్బంది పాల్గొన్నారు..







# రష్యాకు నేను ఒక్కడినే రాలేదు: ప్రధాని నరేంద్ర మోదీ



హైదరాబాద్ పెన్ పవర్:భారత ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటనలో భాగంగా మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. రష్యాకు తాను ఒక్కడినే రాలేదని... 140 కోట్ల మంది భారతీయుల ప్రేమను మోసుకొచ్చానని, భారతదేశ మట్టి వాసనను మోసుకొచ్చానని భావోద్వేగభరితంగా చెప్పారు. ఇటీవలే తాను మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని, ఇక నుంచి మూడు రెట్ల వేగంతో పనిచేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. భారత్ ను ఇప్పటికే ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని, దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడమే తమ ముందున్న లక్ష్యమని మోదీ ఉద్ఘాటించారు. భారత్ ఇప్పుడు ప్రపంచంలో ప్రముఖ స్థానం పొందిందని, మనం సాధించిన విజయాలను ప్రపంచం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు. మరే దేశానికి సాధ్యం కాని రీతిలో చంద్రయాన్ ప్రయోగాన్ని విజయవంతం చేశామని, డిజిటల్ లావాదేవీల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఉందని వివరించారు.

# చేపల దాణా కంపెనీలో.. అగ్ని ప్రమాదం..!

**మూసి ఉన్న కంపెనీలో అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలను రేకెత్తిస్తుంది..**

**పేట్ బషీరాబాద్ పి.యస్ పైప్‌లైన్ రోడ్ చేపల దాణ తయారీ కంపెనీలో ప్రమాద ఘటన..**

**మంటలు అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది..**








**జీడిమెట్ల, పెన్ పవర్, జూలై 9:** జీడిమెట్ల పారిశ్రామిక వాడ సుభాష్ నగర్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది..పైప్‌లైన్ రోడ్‌లో శ్రీలక్ష్మి ఇండస్ట్రీ చేపలు, రొయ్యల దాణ నిలువ, దాణ తయారీ కంపెనీలో మంటలు చెలరేగాయి.. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది పోలీసులు సమన్వయంతో మంటలను అదుపులోకి తెచ్చారు.. 2 ఫైర్ ఇంజన్స్ సహాయంతో మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి..ఈ అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని పోలీసులు తెలిపారు....

కంపెనీ నిర్వాహకుల ఫిర్యాదు స్వీకరించిన పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.. దాణా కంపెనీలో అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ ద్వారా జరిగిందా..! లేక మరేదైనా కారణం ఉందా అనే విషయంపై ఆరా తీస్తున్నారు.. మూసి ఉన్న కంపెనీలో అగ్ని ప్రమాదం జరగటం పలు అనుమానాలకు తావి స్తుందని పలువురు ఆరోపిస్తున్నారు.. లేదా ఇన్సూరెన్స్ కోసం కంపెనీ యాజమాన్యమే అగ్ని ప్రమాదానికి పాల్పడ్డారా..? అంటూ స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..





# విద్యార్థుల చావుతో బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తుంది : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ పెన్ పవర్:కేసీఆర్ ఫ్యామీలీపై ఫైర్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. విద్యార్థుల చావుతో బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తుందని గరం అయ్యారు. డీఎస్సీ వాయిదా పేరుతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ పదేళ్లలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ వేసింది లేదని విమర్శించారు. యువకులు మధ్యవయస్కులుగా మారిపోయారు చెప్పారు. కోచింగ్ సెంటర్లను వెంటేసుకుని కేసీఆర్ హరీష్ విద్యార్థులను రెచ్చగొడుతున్నారని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు సీఎం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

పరీక్షల వాయిదాకు దమ్ముంటే ఓయూ ఆర్ట్స్ కాలేజీ ముందు ధర్నా చేయండని అన్నారు. పరీక్షలు నిర్వహించడం కోసం కేసీఆర్ కుటుంబం దీక్షలో కూర్చోవాలని సూచించారు. తాము 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. నాలుగు రోజులుగా కేటీఆర్ హరీష్ రావు మోదీ చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. పరీక్షలు వాయిదా వేస్తే పేద నిరుద్యోగులు నష్టపోతారని అన్నారు.

తాను ముఖ్యంత్రిని అయినా కార్యకర్తలను గుర్తు పెట్టుకుంటానని తెలిపారు రేవంత్. ఈ ప్రాంత అభివృద్ధికి మనం పునాధులు వేసుకోవాలని సూచించారు. మీ కష్టాల వల్లే మాకు పదవులొచ్చాయని చెప్పారు. ఎవరైతే కష్టపడ్డారో వారికే పదవులు ఇస్తామని తెలిపారు. కార్యకర్తలు అండగా ఉంటే విజయం సాధించవచ్చిన నిరూపించారని కార్యకర్తల కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యేలు తిరుగుతారని చెప్పారు.

కేసీఆర్ కి ముందుంది ముసళ్ల పండగా అని బీఆఱ్ఎస్ పాతాళానికి వెళ్లిపోయిన పరిస్థితి నెలకొందన్నారు. కార్యకర్తల సూచనలు సలహాలు ఈ ప్రభుత్వం స్వీకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

## షాద్ నగర్ పట్టణంలో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం భారీ ర్యాలీ

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందడి శ్రీరామ్






**హైదరాబాద్ పెన్ పవర్:**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ షాద్ నగర్ నగర కమిటి శాఖ ఆద్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా ర్యాలి నిర్వహించి జండావిష్కరణ చేయడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందడి శ్రీరామ్ పాల్గొని జాండావిష్కరణ చేసి చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జ్ఞానం, శీలం, ఏకత అనే ప్రధాన సిద్ధాంతాల తో, వ్యక్తి నిర్మాణాన్ని పూర్తి చేసి జతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తుందని,దేశంలో పౌరులంధరు దేశం మనది అనే స్వభావాన్ని పెంపొందించుకోవాలని, ఏబీవీపీ ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థ గా విరాజిల్లితుందని, అనేక రకాల అవకాశాలతో ఏబీవీపీ ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా. రాష్ట్రీయ కళమంచ్, థింక్ ఇండియా, మెడివిజన్,అగ్రివిజన్, అనే ఆయామాల ద్వార ప్రపంచ వ్యాప్తంగా 55 దేశాలలో సేవా కార్యక్రమాలు చేసి దేశభక్తిని పెంపొందించే విధంగా విద్యార్థి పరిషత్ పనిచేస్తుందని అన్నారు.విద్యార్థులంతా భాగస్వామ్యంతో కార్యక్రమాలలో పాల్గొని దేశం కోసం పని చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి సందీప్, నవీన్, అజయ్, మహేందర్,ప్రశాంత్, ప్రకాష్, మనోజ్,మహేష్, శివ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నూతన కమిటి ఎన్నిక.

- అధ్యక్షులుగా చంద్ర నరేంద్ర, కార్యదర్శిగా విశ్వనాధం ఎన్నిక.
- 21 మందితో కార్యవర్గం, 38 మంది కౌన్సిల్ సభ్యులతో కమిటీ ఏర్పాటు.
- రైతాంగ సమస్యలపై దశలవారి ఉద్యమాలు చేపడతాం : ఏఐకెఎస్ జిల్లా కౌన్సిల్.




**హైదరాబాద్ పెన్ పవర్:**కొత్తగూడెం : ఏఐకెఎస్ అనుబంద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నూతన కమిటి ఎన్నికైంది. ఇటీవల దుమ్ముగూడెం మండలం, గంగోలు గ్రామంలో జరిగిన సంఘం ద్వితీయ మహాసభలో ఎన్నికైన 59 మందితో ఏర్పాటైన నూతన కౌన్సిల్ సభ్యులు మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. గౌరవ అధ్యక్షులుగా ఏపూరి బ్రహ్మం (ఇల్లందు), సరెడ్డి పుల్లారెడ్డి (మణుగూరు), అధ్యక్షులుగా చంద్ర నరేంద్ర కుమార్ (జులూరుపాడు), జిల్లా కార్యదర్శిగా ముత్యాల విశ్వనాధం (పాల్వంచ), ఆర్గనైజింగ్ కార్యదదర్శులు గా సలిగంటి శ్రీనివాసరావు (చుంచుపల్లి), చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు (సుజాతనగర్), ఉపాధ్యక్షులుగా తాళ్లూరి పాపారావు (సుజాతనగర్), మంగి వీరయ్య (మణుగూరు), ఆంధ్రు వామనరావు (చర్ల), పరమ ఇమ్మానియల్ (ఆళ్ళపల్లి), వాడే లక్ష్మి (పాల్వంచ), సాల్వ రవికుమార్ (అశ్వారావుపేట), సపావట్ రవి, (లక్ష్మీదేవిపల్లి), సహాయ కార్యదర్శులు గా చంద్రగిరి శ్రీనివాసరావు , కొమారి హన్మంతరావు (సుజాతనగర్), గుగులోత్ రాంచందర్ (టేకులపల్లి), బూర్లోజు వేణు (దుమ్ముగూడెం), పాండవుల బిక్షం (బూర్గంపాడు), నరాటి రమేష్ (ములకలపల్లి), యాస రోశయ్య (జూలూరుపాడు), కోశాధికారిగా పద్దం విజయలక్ష్మి (దమ్మపేట) లతోపాటు మరో 59 మంది ని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు చంద్ర నరేంద్ర కుమార్, ముత్యాల విశ్వనాధం మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యపై స్పందించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాల ద్వారా ప్రభుత్వాలను నిలదీసే సంఘం ఏఐకెఎస్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మాత్రమేనన్నారు. పంటలకు గిట్టుబాటు ధర, రైతు బందు పథకం, డాక్టర్ స్వామినాధాన్ కమిటి సిఫారసుల అమలు, పోడు భూములకు పట్టాలు, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, రుణాలు, రుణాల మాఫీ కోసం లవారి ఉద్యమాలను నిర్మిస్తామని తద్వారా జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి జిల్లా రైతాంగానికి సాగు నీరు అందించే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తెస్తామని స్పష్టం చేశారు.

## మహిళలు, యువతి యువకులు

# ఉచిత విద్యా శిక్షణ కై దరఖాస్తులు ఆహ్వానం.

- డిజిఎం పర్సనల్ ఎస్. రమేష్.



**హైదరాబాద్ పెన్ పవర్:**మణుగూరు ఏరియా పి. వి కాలనీ నందు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు యువతి యువకులకు టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, రెక్సిన్ మరియు లెథర్ బ్యాగ్స్, క్లాత్/ జ్యూట్/బంజారా బ్యాగ్స్, స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇచ్చుట కై యాజమాన్యం నిర్ణయించడమైనది.

సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా నందు మహిళలకు, నిరుద్యోగ యువతి యువకులకు అనుభవజ్ఞులైన అధ్యాపకుల ఆధ్వర్యంలో ప్రస్తుతం ఎంతో డిమాండ్ లో ఉన్న టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, రెక్సిన్ మరియు లెథర్ బ్యాగ్స్, క్లాత్/ జ్యూట్/బంజారా బ్యాగ్స్, స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడమైనది. శిక్షణ పూర్తి చేసి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ హైదరాబాద్ వారిచే సర్టిఫికెట్లు కూడా అందజేయబడుతాయి గతంలో సింగరేణి సేవ సమితి ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులు సొంతంగా యూనిట్లు పెట్టి తాము ఉపాధి పొందడమే కాక సాటి వారికి జీవనోపాధి కల్పించే స్థాయికి ఎదిగారు కాబట్టి ఆసక్తిగల సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి కుటుంబాల, మహిళలు, యువతి యువతులు, స్థానిక మరియు పరిసర ప్రాంత మహిళలు, యువతులు తమ పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులకు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి 20 జూలై 2024 లోపు, జిఎం కార్యలయం లోని పర్సనల్ డిపార్ట్మెంట్ విభాగంలో అందజేయడం ద్వారా ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవలసి నదిగా డిజిఎం పర్సనల్ ఎస్ రమేష్ తెలియజేశారు.

# లారీ బైకును ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**మంగళ వారం నాడు ఉదయం 08:00 గంటల సమయంలో నాగులపల్లి కి చెందిన కావేరి గారి జైపాల్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి వయసు 47 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం తన మోటార్ సైకిల్ No: Ts35c 7677గలదానిపై రామంతపూర్ తండాలో శంభు మండల్ మరియు హర్షిత్ మండల్ అను అను కూలీలను బైక్ ఎక్కించుకొని రామంతపూర్ తండా నుండి ఆవులపల్లికి వెళ్లేటప్పుడు వడియారం గ్రామ శివారులోని రైల్వే బ్రిడ్జి దాటిన తర్వాత మూలమలుపు వద్ద MH40CD6301 గల దాని డ్రైవర్ బంటు అతివేగం జాగ్రత్తలు నడిపి జైపాల్ రెడ్డి నడుపుతున్న మోటార్ సైకిల్ కు ఎదురుగా టక్కరిగా జైపాల్ రెడ్డికి తలకు రక్త గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయినాడు అని గాయాలు అయిన చెంబు మండల్ మరియు హర్షిత్ మండలం 108 అంబులెన్స్ లో చికిత్స గురించి గాంధీ హాస్పిటల్ తరలిస్తుండగా మధ్యలో శంభు మండల్ చనిపోయినాడు అని ఫిర్యాదు రాగా చేగుంట ఎస్సై గారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానమహోత్సవం



**హైదరాబాద్ పెన్ పవర్:**కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపులే పాఠశాల, కళాశాల నుండి బదిలీలు,పదోన్నతి పై వెళుతున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ ఈ.స్వప్న ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వీడ్కోలు సన్మానం కార్యక్రమమును కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు అనేది సర్వసాధారణమని పనిచేసిన పాఠశాలలో విద్యార్థులతో తోటి ఉపాధ్యాయులతో మంచి పేరు తెచ్చుకున్న వారు చిరస్థాయిగా నిలిచిపోతారని,కష్టపడే తత్వం ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని విద్యార్థులు జీవితాంతం మర్చిపోరని తెలిపారు. అనంతరం విధులు నిర్వహిస్తున్న అతిథి ఉపాధ్యాయులు కూడా వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడి వారితో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులతో వారికున్న బంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ు

## డిమాండ్స్ డే ను జయప్రదం చేయండి.

- సిఐటియు కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి.



**హైదరాబాద్ పెన్ పవర్:**సంఘటిత అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు జరిగే డిమాండ్స్ డే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తే పారిశుద్ధ్య కార్మికుల జనుల బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి వారి కనీస కోరికలను నిర్వర్తించు కునేందుకు డిమాండ్స్ డే ను నిర్వహిస్తున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ కార్మిక కోడ్ ల పేరుతో కార్మిక చట్టాలను కాలరాస్తున్నారు అని ఆరోపించారు. ఎన్నో వందల మంది కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కూడా మోదీ సర్కార్ తీసివేయాలని చూస్తుందని విమర్శించారు. పని చేసే ప్రతి కార్మికుడికి కనీస వేతన చట్టం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో అనేక రకాల పోరాటాలను నిర్వహిస్తున్నామని భవిష్యత్తు లో అన్ని సంఘాలను కలుపుకొని కార్మికుల హక్కుల కోసం మరిన్ని ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ జనరల్ బాడీ సమావేశానికి రమాదేవి అధ్యక్షత వహించగా రమణ రమేషు నరసింహారావు వరలక్ష్మి మమత తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి ఎమ్మార్వో కి మెమొరాండం...!



**హైదరాబాద్ పెన్ పవర్:**సంగారెడ్డి భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎమ్మార్వో కి మెమొరాండం ఇచ్చారు. అనంతర%శీ% భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు 'ద్వారకా రవి' మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని బిజెపి కిసాన్ మోర్చా తీవ్రంగా నిరసన తెలియచేసారు. ఇది యావత్ తెలంగాణాలో రైతులను మోసం చేయడమేనని బిజెపి కిసాన్ మోర్చా భావిస్తున్నది అని అన్నారు.

ప్రధానంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు పై బడినా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఇచ్చిన హామీని నెరవేర్చలేక పోవడం దురదృష్టకరం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కాకుండా సబ్ కమిటీలు అభిప్రాయాల పేరుతో కాలయాపన చేయడం విడ్డూరం అన్నారు. ఇక రెండు లక్షల రూపాయల వ్యవసాయ రుణ మాఫీ పథకం విషయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 200 రోజులు గడుస్తున్నా ఈ ప్రభుత్వం ఇంకా రైతులను గందరగోళ పరుస్తూనే, రుణమాఫీ కాని కారణంగా బ్యాంకుల్లో రైతులు అపరాదుల్లా తలవంచుకోవాల్సి వస్తున్నది అని అన్నారు. ఇక కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు 'ఆర్థిక తోడ్పాటు' అందిస్తాం అన్న విషయంలో ఈ ప్రభుత్వం ఇంకా నోరు మెదపకపోవడం దుర్మార్గం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంటల బీమా అమలు చేయకుండా రైతులను ఇబ్బందుల పాలు చేసిందని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని గొప్పలు చెప్పిన రాష్ట్ర సర్కారు నేటికీ ఆ దిశగా కార్యాచరణ చేయకపోవడం శోచనీయం, బిజెపి కిసాన్ మోర్చా రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో రైతులకు విషయంలో ఇచ్చిన అన్ని హామీలను ఇటువంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది అని అన్నారు. లేనిచో రైతులను సంఘటిత పరిచి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని ఈ ప్రభుత్వాన్ని బిజెపి కిసాన్ మోర్చా హెచ్చరిస్తున్నది.

డిమాండ్స్:

1) కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణాన్ని బేషరతుగా మాఫీ చేయాలి.

2) కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోకి కట్టుబడి రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా క్రింద ఖరీఫ్ రబీ కలుపుకొని 15 వేల రూపాయల ఆర్థిక తోడుపాటును అందించాలి.

3) కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ఈ ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి 15000 రూపాయలు ఆర్థిక సహకారం అందించాలి.

4) వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి 12,000 సంవత్సరానికి వెంటనే అమలు. చేయాలి

5) తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజనను వెంటనే అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు శివంగుల నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు శివ, అజయ్, పట్టణ కార్యదర్శి పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు లింగమూర్తి ,శరత్, సతీష్, రాము, దుర్గయ్య పోలీస్ శేఖర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆగ్రహం.!





**హైదరాబాద్ పెన్ పవర్:**సంగారెడ్డి జిల్లా, సుల్తాన్ పూర్, జేఎన్టీయూ కాలేజ్ క్యాంటీన్లో సాంబార్ లో ఎలుక వచ్చిన ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జేఎన్టీయూ లో జరిగిన ఘటనపై తక్షణం విచారణ చేపట్టాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక ఆర్డిఓ, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. విచారణ చేపట్టి వెంటనే నివేదిక ను సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు ఆదేశం. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో ఉన్న బోర్డింగ్, హాస్టలను , క్యాంటీన్లను తనిఖీలు నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆహార పదార్థాలను తయారు చేసే నిర్వాహకులు 'ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్' ను తీసుకోవాలని మంత్రి కోరారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని సంస్థల లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం హోటల్స్, రెస్టారెంట్స్ తో పాటు బేకరీలు, బోర్డింగ్, హాస్టల్స్, క్యాంటీన్లు, ఆహార పదార్థాలు తయారు చేసే నిర్వాహకుల పై నిఘా ఉంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం సందర్శించిన దాస్యం అభినవ్ భాస్కర్



**హైదరాబాద్ పెన్ పవర్:**వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నేడు దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం సందర్శించిన దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఛైర్మెన్,60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేపటి మీ బంగారు భవిష్యత్తుకు మెరుగైన కంటి చూపు అవసరమని పిల్లలు ఎక్కువగా మొబైల్ ఫోన్లు, టీవీలకు అతుక్కపోకుండా ఆరోగ్యాన్ని మెరుగుపర్చే ఆటలను ఆడుకోవాలని ఆయన సూచించారు.మీ కంటిచూపును కాపాడేందుకు ఈ కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ ఆయన అన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ నాగపురి అశోక్, డివిజన్ అధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, రాజిరెడ్డి, యాదగిరి, ప్రవీణ్, ఓబీసీ సెల్ అధ్యక్షులు రమేష్, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనాదేవి, తదితరులు పాల్గొన్నారు.ం

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానమహోత్సవం





**హైదరాబాద్ పెన్ పవర్:** కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపులే పాఠశాల, కళాశాల నుండి బదిలీలు, పదోన్నతి పై వెళుతున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ ఈ.స్వప్న ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వీడ్కోలు సన్మానం కార్యక్రమమును కళాశాల ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులను సన్మానించి వారికి శు భాకాంక్షలు తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు అనేది సర్వసాధారణమని పనిచేసిన పాఠశాలలో విద్యార్థులతో తోటి ఉపాధ్యాయులతో మంచి పేరు తెచ్చుకున్న వారు చిరస్థాయిగా నిలిచిపోతారని,కష్టపడే తత్వం ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని విద్యార్థులు జీవితాంతం మర్చిపోరని తెలిపారు. అనంతరం విధులు నిర్వహిస్తున్న అతిధి ఉపాధ్యాయులు కూడా వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడి వారితో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులతో వారికున్న బంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెల్వర్తి-అరూరు గ్రామాల మధ్యన బీటీ రోడ్డుకు మరమ్మతులు వెంటనే చేపట్టాలి...

- సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి




**హైదరాబాద్ పెన్ పవర్:**వలిగొండ మండలంలోని వెల్వర్తి గ్రామం నుండి అరూర్ వరకు గుంతలమైన నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు మంగళవారం రోజున సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా వెల్వర్తి గ్రామంలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ వెల్వర్తి గ్రామం నుండి అరూరు వరకు నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసమై ఈ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణం చేసే అనేకమంది ప్రయాణికులకు రైతులకు తీవ్రమైన ఇబ్బందులను కలిగిస్తుందని అనేకమంది ఈ గుంతల్లో పడి గాయాల పాలు అవుతున్నారని వెంటనే రోడ్లు భవనాల శాఖ అధికారులు స్థానిక భువనగిరి ఎమ్మెల్యే స్పందించాలని కోరారు వెలువర్తి మొగిలి పాక గ్రామాలకు చెందిన అనేకమంది ప్రజలు అరూరు వేములకొండ గ్రామాల్లో బ్యాంకు పనుల నిమిత్తం మరియు ఇతర పనుల కోసం నిత్యం ప్రయాణం చేస్తుంటారని వారందరూ ఈ గుంతలమైన రోడ్డు వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో ఉన్న అధికారులు స్పందించకపోవడం వల్ల ఈ రోడ్డుకు ఈ పరిస్థితి వచ్చిందని వెంటనే ఇప్పటికైనా నూతన ప్రభుత్వం ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు అదేవిధంగా వెలువర్తి గ్రామం నుండి వలిగొండకు ప్రయాణం చేసే వలిగొండ వెల్వర్తి గ్రామాల మధ్యన వర్షాకాలం వచ్చిన సందర్భంలో ఇబ్బందులకు గురిచేసి కల్వర్టులను బ్రిడ్జిలుగా నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు గ్రామంలో ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్లను మంజూరు చేయాలని వెల్వర్తి-కేర్చిపల్లి గ్రామాల మధ్యన ఉన్న బీటీ రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కల్యూరి ముత్యాలు,శాఖ కార్యదర్శి కల్యూరి వాసు,కూచుమల్ల కిష్టయ్య,గ్రామ రైతులు ఎడవెల్లి పాపయ్య, నరసింహ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జండా ఊపి కార్యక్రమానికి ప్రారంభించిన జిల్లా అధ్యక్షురాలు..

- భారీ ఎత్తున బయలుదేరిన సంగారెడ్డి జిల్లా మహిళలు..
- మహిళా సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.
- బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి.



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆదేశాల మేరకు ఇందిరాపార్కు వద్ద జరిగే నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా నుండి మహిళలు భారీ ఎత్తున బయలుదేరిన సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి జండా ఊపి కార్యక్రమానికి బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయినా కూడా మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అదేవిధంగా ఆరు గ్యారెంటీ అని ప్రజలను మభ్యపెట్టి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా అమలుపరచలేకపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరి రాజశేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొర్రా ప్రవీణ్ యాదవ్, భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు నందా రెడ్డి, మల్లేష్, ఎల్లారెడ్డి సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధురి ఆనందు, జిల్లా ప్రధాన కార్యదర్శి మీనా, మేఘన రెడ్డి, బసమ్మ, గీత తదితరులు బయలుదేరడం జరిగింది.

## "జిల్లా ఎస్పీ" కు జన్మదిన శుభాకాంక్షలు.



**హైదరాబాద్ పెన్ పవర్:**ఈరోజు సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కార్యాలయంలో వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డివిఎంసి సభ్యులు పంబళ్ల దుర్గాప్రసాద్, ఇమ్మయ్య , అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సంచుల,విద్య సాగర్, ప్రజా సంఘాల నాయకులు భీమ్ సేన, ఎల్.వేణుగోపాల్, ఎమ్.ఆనంద్, ఏ.లింగం, బి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏబీవీపీ 76వ ఆవిర్భావం దినోత్సవం వేడుకలను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అరవిందో కళాశాలలో పట్టణ కార్యదర్శి దూసరి శివ సాయి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ భావాలతో కలిగిన విద్యార్థి పరిషత్తులో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.సమస్యలకు పరిష్కారం చూపడంలో ఏబీవీపీ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. అలాగే చౌటుప్పల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెంటనే ఏర్పాటు చేయాలని ఏబీవిపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కొండాశివ సాయి, బుసిరెడ్డి మధు, పెండెం సంతోష్, గట్టు పవన్ ,కొయ్యాడ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.